◆ ఈ వారం కథ

# చట్టరీత్యా నేరం

– పెనుమాక నాగేశ్వరరావు

**జీవితంలో మొట్టమొదటిసారిగా పోలీస్ స్టేషన్‌లోకి అడుగు పెట్టవలసి వచ్చింది నాకు. కాళ్ళు ఒణుకుతున్నాయి. వేసవి కాలపు తాపానికి తోడుగా భయం కారణంగా ఒళ్ళంతా చెమట పట్టేసింది. ముఖాన కారుతున్న చెమటను కర్చీఫ్‌తో తుడుచుకుంటూ అయిదారుగురి వెనక నిలబడ్డాను భయంగా.**


తప్పు చేయనప్పుడు భయపడవలసిన పని లేదని నాకూ తెలుసు. అయినా నిజాన్ని నిర్భయంగా, నిజాయితీగా, ముక్కు సూటిగా మాట్లాడే వాళ్ళకు పోలీస్ స్టేషన్‌లో ఉపకారం కంటే అపకారమే ఎదురవుతుందనే భావన నా నరనరాల్లోనూ జీర్ణించుకు పోయింది. అందుక్కారణం బహుశా చూస్తున్న సినిమాలు, చదువుతున్న పుస్తకాలు, పేపర్లు, వింటున్న వార్తలు కావచ్చు.

xxx

ఆదివారపు సాయంత్రాలు మిత్రులందరం ఓ మిత్రుడి షాపు ముందర కలుసుకోవటం గత ఏడెనిమిది సంవత్సరాలుగా నిరాటంకంగా కొనసాగుతున్నది.

ఓ ఆదివారం సాయంత్రం అందరం అరుగు మీద చేరి ఉప ఎన్నికల గురించి, స్టార్ టి.వి. కార్యక్రమాల గురించి వగైరా వగైరా విషయాలు ముచ్చటించుకుంటూ కూర్చున్నాం. కొందరు వారి వారి వాహనాల మీదనే కూర్చున్నారు.

అలా ముచ్చటించుకుంటున్న మా దగ్గరికి ఒకతను వచ్చి అక్కడకు దగ్గర్లో వున్న థియేటర్ దగ్గర సి.ఐ.గారు మంది మార్బలంతో రోడ్డు మీద వున్న రకరకాల వాహనాల్ని, బజ్జీల బండుల్ని, సోడా బండ్లని తొలగించమంటూ హడావుడి చేస్తున్నట్లు, వాహనాల యజమానుల దగ్గర సి.బుక్స్‌ని, డ్రైవింగ్ లైసెన్సులు తీసుకుని వారిని పోలీస్ స్టేషన్‌కు రమ్మన్నట్లు వార్త చెప్పాడు.



మా మిత్రులందరి బండ్లు రోడ్డు మీద లేని కారణంగాను, షాపుముందు వున్న ఖాళీ ప్రదేశంలో వున్నందు వల్లనూ అతని మాటలకు ప్రాధాన్యత ఇవ్వలేదు మేము. కొత్తగా వచ్చిన ప్రతి పోలీసు ఆఫీసరు ఇలాంటి కార్యక్రమాలు చేసి హడావుడి సృష్టించటం, గుర్తింపు సంపాయించడం గురించి మాట్లాడుకున్నాం. అంతలోనే సదరు సి.ఐ.గారు మోటారు సైకిల్‌పైన మా ముందుగానే వెళ్ళి పోలీస్ స్టేషన్‌లోకి వెళ్ళారు. ఆయన వెనకనే ఓ యస్సైగారు కూడా వున్నారు.

ఓ అయిదు నిమిషాలకు ఏడెనిమిది మంది కానిస్టేబుల్స్ వచ్చారు మా దగ్గరకు. వస్తూనే "సి.ఐ.గారు ఈ బండ్లన్నింటిని స్టేషన్‌కు తీసుకు రమ్మన్నారు" అంటూ నిలబడ్డారు.

విషయం అర్థం కాని మేమంతా "కారణం ఏమిట"ని అడిగాం.

"అవన్నీ మాకు తెలీదు, సార్ చెప్తారు, మేం వచ్చాం" అన్నారు.

"అది కాద్వార్ . మా బండ్లన్నీ మార్జిన్ లోపలే వున్నాయ్ కదా" అనడిగాడొక లాయర్ మిత్రుడు.

"అవన్నీ అక్కడికి వచ్చి అయ్యగారికి చెప్ప కోండి... మాకేం తెలియదు" నిర్లక్ష్యంగా జవాబు చెప్పారు పోలీసులు.

"ఏం చేస్తాడ్లెమ్మ"నుకుని ఎవరి బండి వారం తీసుకుని స్టేషన్‌కు దారి తీశాం. మా బండ్లన్నింటిని అనుసరిస్తూ వచ్చారు పోలీసులు.

బండ్లకు తాళాలు వేసి అందరం స్టేషన్ లోపలకు నడిచాం. సి.ఐ.గారి రూం ముందర మా లాంటి వారే మరి కొందరున్నారు. అక్కడ నిల్చున్న ఇద్దరు,ముగ్గురు యస్సైల చేతుల్లో సి.బుక్స్, డ్రైవింగ్ లైసెన్స్ పుస్తకాలువున్నాయ్.

మా అందరి కంటే ముందుగా లాయర్ మిత్రుడు సి.ఐ.గారి రూంలోకి ప్రవేశించాడు. అతని వెనకాలే మేమందరం లోనికి వెళ్ళాం.

"యాభై రూపాయిల చొప్పున ఫైన్ కట్టాలి మీరంతా" అన్నారు సి.ఐ.గారు.

"ఎందుకు సార్... మా బండ్లు రోడ్డు మీద పెట్టలేదు కద్వార్"

"ఫైన్ కట్టనంటారా"

"ఒక్కసారి మీరు పంపిన కానిస్టేబుల్స్‌ని అడగండి సార్ మా బండ్లు ఎక్కడ వుంటే తీసుకు వచ్చారో" వినయంగా అన్నాడతను.

"మీరు ఏం చేస్తుంటారు"

"అడ్వకేట్‌నండి"

"పేరు"

చెప్పాడతను

"అడ్రస్"

........

"అది కాద్వార్"

"మీరు వాదించదలుచుకుంటే రేపు ఉదయం కోర్టులో వాదించండి ... ఫైన్ కట్టదలుచుకుంటే కట్టండి" అంటూ కళ్ళు పెద్దవి చేశారు సి.ఐ.గారు.

"ఎందుకు లెండి... ఫైన్ కట్టించుకోండి"

"నో... నేను కట్టించుకోను" అంటూ అతని పేరు, అడ్రస్, బండి నంబరు వ్రాసిన రశీదు కాన్సిల్ చేయబోయారు సి.ఐ.గారు.

"సారీ సార్... మేం ఫైన్ కట్టేందుకు అభ్యంతరం చెప్పటం లేదు. కట్టించుకోండి ఫైన్" అంటూ యాభై కాయితం ముందుకు చాచాడతను.

" నో...నో నేను మీ ఆరుగురి దగ్గర ఫైన్ కట్టించుకోను. పెట్టీ కేస్ వ్రాస్తారు. రేపు కోర్టులో తేల్చుకోండి" అంటూనే –

## వ్యాకోచ సంకోచాలు



**వేడికి వ్యాకోచం చెందడం, చల్లదనానికి సంకోచం చెందడం అనేది సైన్స్!**

"విజయవాడ రోడ్డు మాత్రం వేడికి సంకోచించి, చల్లదనానికి వ్యాకోచిస్తాయి" అని చమత్కరించారు ఆరుద్రగారు.

వేసవిలో నులక మంచాలు, నవార మంచాలు ఇళ్ళల్లోంచి రోడ్ల దాకా వస్తాయి. అందుచేత రోడ్లు సంకోచం చెందుతాయి. అలాగే నేరే కాలంలో అందరూ ఇళ్ళలోనే పడుకుంటారు కనుక రోడ్లు వ్యాకోచం చెందుతాయి. అది ఆరుద్రగారి వివరణ

**– మూలంపూడి విశ్వం, తణుకు**

"వీళ్ళ ఆరుగురి మీద కేస్ వ్రాసుకుని రేపు కోర్టుకు రమ్మనండి" అని చెప్పారు ఓ యస్సైగారికి. ఆయన తల గుండ్రంగా తిప్పి మమ్మల్ని లోపలున్న మరో గదిలోకి రమ్మని సైగ చేశాడు.

మా పేరు, వివరాలు, బండి వివరాలు,మా మా సంతకాలు వేర్వేరు తెల్ల కాయితాల మీద వ్రాసుకుని మర్నాడు ఉదయం ఎనిమిది గంటలకల్లా కోర్టుకు రమ్మని చెప్పి పంపారు సదరు సంతకాలు సేకరించిన వ్యక్తి.

మౌనంగా స్టేషన్ నుంచి బయట పడ్డాం. అనుకోని సంఘటనకి, వూహించని పరిణామానికి మాకు కొంత సేపు ఆలోచనలేం కలగలేదు.

కసి కసిగా తలా రెండు సిగరెట్లు వెంట వెంటనే తగలేసి బండ్లు తీసుకుని ఓ టీ కొట్టు దగ్గరకు చేరాం.

పోలీసుల నిరంకుశత్వం గురించి, మొండి వైఖరి గురించి రకరకాలుగా వ్యాఖ్యానాలు చేశారు. పోలీసు వర్గంపైన ఈసడింపులు, వ్యంగ్యాలు వగైరాల్తో ఓ అరగంట గడిపాం. ఉదయాన్నే కోర్టుకు వెళ్ళేందుకు నిర్ణయించుకుని ఆ రాత్రి ఆలస్యంగా ఇళ్ళకు చేరాం.

పోలీసులు ఎంత నిరంకుశంగా, కఠినంగా, అన్యాయంగా వ్యవహరిస్తారో పుస్తకాల్లో చదవటం, సినిమాల్లో చూడడం తప్ప స్వీయానుభవం లేని నాకు ఎంత ప్రయత్నించినా నిద్ర రానే లేదు. మనసంతా కసి, ద్వేషం, ఉక్రోషంతో నిండి పోయింది. ఏ తప్పు చేయకుండానే ఫైన్ కట్టేందుకు సిద్దపడిన మా అసమర్థత మీద కోపం, మేం చేసిన తప్పేంటని ఆయన్ను నిలదీసి అడిగే ధైర్యం లేని పిరికితనం మీద రోత, ఇలాంటి బానిస బ్రతుకుమీద విరక్తితో చాలా పొద్దుపోయాక ఎప్పటికో నిద్రలో కొరిగాన్నేను.

తెల్లవారింది. కళ్ళు తెరవంగానే రాత్రి జరిగిన సంఘటన గుర్తు వచ్చింది. ఒక్క ఉదుటున పక్క మీది నుంచి లేచి బద్ధకంగా ఒళ్ళు విరుచుకుని కాలకృత్యాలు తీర్చుకునేందుకు బయల్దేరాను. ఓ అరగంటలో కార్యక్రమాలన్నీ ముగించుకుని పోలీస్ స్టేషన్‌కు బయల్దేరాను.

క్రితం రోజు మా వివరాలు, బండ్ల వివరాలు వ్రాసుకుని మా చేత సంతకాలు చేయించుకున్న కాగితాల నన్నింటిని స్టేషను పక్కనే వున్న కోర్టుకు పంపారట. "ఓ అరగంట కూర్చోండి. జడ్జిగారు లోపలికి పిలుస్తారని చెప్పాడొక కానిస్టేబుల్. సిగిరెట్ పొగ వదుల్తూ చెట్ల కింద కూర్చున్నాం మిత్రు లందరం.

అరగంట కాదు గంట గడిచినా మమ్మల్ని



ఇటీవల జరిగిన తెలుగు యూనివర్శిటి మూడవ స్నాతకోత్సవంలో, ప్రముఖ కవి, విమర్శకుడూ అయిన శ్రీ ఆవంత్స సోమసుందర్ గవర్నర్ శ్రీ కృష్ణకాంత్ నుంచి డి.లిట్. అందుకుంటున్న దృశ్యం

ఎవ్వరూ పిలవలేదు. మాలో చాలా మంది ఉద్యోగస్థులే కావడంతో ఆఫీసులకు వేళవుతున్నదని తొందరపడసాగాం. మా ఇబ్బంది గ్రహించిన ఓ అనుభవశాలి తనకు మేమంతా తలా ఓ పది ముట్టచెప్తే మమ్మల్ని త్వరగా అక్కడ్నుంచి పంపే ఏర్పాటు చేస్తానన్నాడు. అక్కడి పరిస్థితి చూశాక తప్పదనిపించి మరో మాట మాట్లాడకుండా అతని చేతిలో తలా ఓ పది పెట్టాం. పావుగంట తర్వాత మాకు మూకుమ్మడిగా పిలుపొచ్చింది. ఒకరి వెనకాలే ఒకరం వరుసగా కోర్టు హాల్లోకి వెళ్ళి నిలబడ్డాం.

"జానకి రామయ్య" పిల్చారు.

సదరు వ్యక్తి వరుసలో నుంచి ఓ రెండు అడుగులు ముందుకేసి నిల్చున్నాడు.

"ఒప్పుకుంటున్నారా" అడిగారు జడ్జిగారు.

"ఒప్పుకుంటున్నాన్ సార్"

"పది రూపాయలు ఫైన్ కట్టండి"

"అలాగే" అంటూ ఓ కాయితంపై సంతకం చేసి వెళ్ళిపోయాడు జానకి రామయ్య.

"ఇబ్రహీం"

....

"చలపతిరావు"

"పురుషోత్తం"

అలా ఒక్కరొక్కరే బయటపడుతున్నారు. నా మిత్రులందరూ కూడా వెళ్ళిపోయారు. ఆఫీసులకు టైం కావడంతో తిరిగి సాయంత్రం కలుసుకుందామని ఎవరికి వారు వెళ్ళిపోవటమేనని ముందరే అనుకున్నాం. మరో ఇద్దరి తర్వాత నా పేరు పిలవడం, యధాప్రకారం సంతకం చేసి వెనుతిరిగాను.

తర్వాత పిలిచిన పేరు నేను వినిపించుకోలేదు కాని "ఒప్పుకుంటున్నారా" అని జడ్జిగారు అడగటం వినపడింది.

"ఏమని సార్" ఊహించని ప్రశ్న వినపడేసరికి ఉలిక్కిపడి వెనుతిరిగి చూశాను విస్మయంగా.


కండ్లకు సాంప్రదాయ సిద్ధమైన సంరక్షణ శింగార్ కాజల్




కాటుకను తయారు చేయడంలో అవలంబించే పురాతన ఆయుర్వేద సాంప్రదాయ పద్ధతులకు పునర్జీవం పోసింది - శింగార్. శింగార్ ప్రత్యేకించి మీ కండ్లకు ఎంతో మంచిది. ఎందుకంటే హాయిని మరియు అలసటనుండి పూర్తి ఉపశమనాన్ని కల్గిస్తుంది; అంతేగాక దీనికిగల మృదువైన నల్లని నీడలు కండ్లకు చక్కని అందాన్ని కల్గించి అవి మిలమిలా చేస్తుంది.



MARKETPULSE/PK/69 TL

శింగార్® భారతీయ నారీమణితో కలిసివుంటుంది. 30 సంవత్సరాలనుండి.

"విన్లేదా ఇందాక. మీరంతా మీమీ వాహనాలను రోడ్డు మీద నిలిపినందుకు మీపై కేసు నమోదు చేయబడిందనీ, ఆ కారణంగా మిమ్మల్ని ఇక్కడకు పిలిపించడమైందని ముందుగానే చెప్పేరుగా"

"చెప్పేరండీ"

"మరి మళ్ళీ అడుగుతావేం"

"నేనడిగింది అదికాదండీ"

"మరి?"

"మీరు ఒప్పకుంటున్నారా? అని అడిగారు కదండీ. ఏమని ఒప్పకోవాలో అర్థంకాక అడిగానండీ"

నేను చేయలేని పనిని మరొకతను చేయటం నాకు మహదానందాన్ని కలిగించింది. ఆఫీసుకు శెలవు పెట్టేందుకు నిర్ణయించుకుని అతనికీ జడ్జిగారికీ జరుగుతున్న వాదనను అమిత శ్రద్ధగా వింటూ అక్కడే గోడ వారగా నిల్చుండిపోయాన్నేను. అతని తర్వాత ఇంకా పాతిక మంది వరకు వున్నారు వరసలో.

"మీ వాహనాలను రోడ్డు మీద పెట్టిన మాట నిజమేనని, జరిగింది పొరపాటేనని ఒప్పకుంటున్నారా అని అడుగుతున్నాను."

"అంటే పోలీసులు చెప్పింది అబద్ధమేమోనని మీకు అనుమానమా సార్"

"మిస్టర్...నువ్వు అనవసరంగా మాట్లాడుతున్నావ్. అభియోగం మోపబడిన వారిని అలా అడగటం మా విధి అంతవరకే. అయినా పోలీసులు కూడా మనుషులేనన్న విషయం గుర్తుపెట్టుకో" గర్జించారు జడ్జిగారు.

"కాదు బాబో కాదు. పోలీసులు మనుషులు కాదు."

"ఏయ్ నువ్వు హద్దు మీరి ప్రవర్తిస్తున్నావ్"

"అదేంటిసార్ నేను పోలీసుల్ని తిట్టిపోసినట్లలా అంటారేం. 'నువ్వు మనిషివి కాదు' అనంటే అది తిట్టా. 'దేవుడివి' అని పూర్తి చేసే అవకాశం వుంది. ఈ లోగా ఆవేశపడితే ఎట్లా సార్"

"అనవసర విషయాలు మాట్లాడకుండా అసలు విషయం చెప్పవయ్యా. జరిగింది పొరపాటని ఒప్పేసుకుని ఫైన్ కట్తావా లేక వాదించ దలుచుకున్నావా" కోపంగా అడిగారు జడ్జిగారు.

"సార్ మీరు కోపం తెచ్చుకోనంటే ఓ చిన్న మనవి. ఫైన్ కట్టేందుకు నేను రాత్రి పోలీస్ స్టేషన్‌లోనే సిద్ధపడ్డానండీ. కాని ఆయన్ను ఒక్కసారి బ్రతిమాలుకుందామని జరిగిన విషయం చెప్పానండి."

"మందులు కొనుక్కుందామని షాపు ముందర బండి పెట్టి షాపులోకి వెళ్ళానండి. మాత్రల పొట్లాం చేతిలో పట్టుకుని వెనుదిరిగేసరికి కానిస్టేబుల్‌గారు బండి దగ్గర నిలబడి కనపడ్డారయ్యా. అదే విషయం అక్కడ సి.ఐ. గార్తో చెప్పకోవటం తప్పయిందండి. ఆ కారణంగా నాచేత ఫైన్ కట్టించుకోనన్నారండి. లేకపోతే రాత్రే కట్టేసుందునండీ."

"అయితే ఫైన్ కట్టేస్తానంటావ్"

"ఎంతండీ"

"ఫైన్ కట్టటం అంటే తప్ప ఒప్పకున్నట్లేనని తెలుసనుకుంటాను" వ్యంగ్యంగా అన్నారు జడ్జిగారు.

"మేం చేసింది చట్టరీత్యా నేరం కావచ్చు కాని నైతికంగా మాత్రం కాద్సార్. కాని రాత్రి-మాలో దాదాపు సగం మంది అంటే షుమారు ఇరవై మంది తలా యాభై రూపాయలు కట్టేందుకు సిద్ధపడినా మా చేత ఫైన్ కట్టించుకోకుండా ఇప్పడిలా తలా పది రూపాయలు మాత్రమే కట్టించుకుని సర్కారు వారికి ఈ ఒక్క రోజులో ఈ విషయంలో దాదాపు ఎనిమిది వందల రూపాయలు నష్టం కలిగించిన ఆ అధికారికి ఎంత ఫైన్ వేయాలంటారు? ఏ శిక్ష విధించాలంటారు? ఇలా అయితే ప్రభుత్వ ఖజానా బాగు పడ్డట్టే...ఆలోచించండి జడ్జీగారూ" అంటూ సంతకం చేసి బయటకు నడిచాడతను.

అతను పాల వ్యాపారం చేస్తుంటాడట. వుండేది టౌను పక్కనున్న ఓ పల్లెటూర్లో. కాస్తో కూస్తో పొలం వుందట. టౌనులో హోటళ్ళకి ఎక్కువగా పాలు అమ్ముతాడట. మోపెడ్ మీద పాల పీపాలు పెట్టుకుని వచ్చి పోతుంటాడట ప్రతిరోజు.

'న్యాయం అడిగేందుకు చదువు కావాలా? మాలా ధైర్యం లేనివారు చదువుకుని మాత్రం న్యాయాన్ని రక్షింపగలమా' అనుకున్నాను మనసులో.

◆





సామాన్యమైన బాణీలో అసామాన్య రచన చేసి, సంగీతానికి కొత్త అందం చేకూర్చే సాహిత్యాన్ని అందివ్వడంలో దేవులపల్లి కృష్ణశాస్త్రిగారిది అందెవేసిన చెయ్యి!

ప్రఖ్యాత గాయకులు పి.బి. శ్రీనివాస్ గారికి కృష్ణశాస్త్రిగారితో మంచి స్నేహం వుండేది. శ్రీనివాస్‌గారు శాస్త్రి గారింటికి వెళ్ళగానే, ఆయన కొత్తగా వ్రాసి వుంచిన గీతాలకు ట్యూన్స్ కట్టమని అడిగేవారు. అలాగే ఒక్కొక్కప్పుడు శ్రీనివాస్‌గారు మంచి ట్యూన్ 'హం' చేసి దానికి తగిన మాటలు పొదగమనేవారు శాస్త్రిగారిని.

ఒకసారి శ్రీనివాస్‌గారు "తననా, తననానా, తనన, తాననన, తనన తన నానా తానా" అంటూ చిన్న ట్యూన్ వినిపించి పాట వ్రాసి ఇమ్మని కోరారు.

ఉదయగిరిపైన అదిగో గగనాన
కదిలే దినరాజు లేరు
పొదిగే చిరుగాలి నిదుర లెరజారి
కదిలే కోనేరు నీరు!!

అదీ పి.బి.ఎస్. ట్యూన్‌కి కృష్ణశాస్త్రిగారి కవిత — మూరంపూడి విశ్వం

త్వరలో కొత్త సీరియల్...
చోర్ బజార్
ప్రభాకర్ జైని